

శిశువుతో బాలింతరాలు స్వరూప

అపహరించిన 4 గంటల్లోనే..

పోలీసుల చొరవతో తల్లి చెంతకు శిశువు

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన
- ఆరుగురికి షోకాజ్ నోటీసులు

మచిలీపట్నం టౌన్, జూలై 14 : నర్సు వేషంలో వచ్చిన ఓ మహిళ స్థానిక సర్వజన ప్రభుత్వాసుపత్రిలో మూడు రోజుల పసికందు అపహరించిన కొన్ని గంటల్లోనే శిశువును పోలీసులు తల్లిచెంతకు చేర్చారు. నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. ఆ ఘటనలో ఆస్పత్రిలోని ఆరుగురు సిబ్బందికి సూపరింటెండెంట్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన స్వరూప జిల్లా సర్వజన ఆసుపత్రిలో ప్రసవం కోసం వచ్చింది. మూడు రోజుల క్రితం మగ శిశువుకు జన్మనిచ్చింది. స్థానిక ఇంగ్లీష్‌పాలేనికి చెందిన తమ్మిశెట్టి లక్ష్మి రెండు రోజులుగా నర్సు వేషంలో ఆసుపత్రిలో తిరుగుతూ స్వరూపతో పరిచయం పెంచుకుంది. శనివారం రాత్రి ఒంటి గంట సమయంలో స్వరూప తన శిశువుకు పాలిచ్చి బాత్‌రూమ్‌కు వెళ్లింది. ఈ సమయంలో అక్కడే ఉన్న లక్ష్మి ఇదే అదనుగా భావించి శిశువును అపహరించి తనతో తీసుకుపోయింది. స్వరూప తనబెడ్ వద్దకు వచ్చి చూడగా శిశువు కనపడలేదు. దీంతో ఆమె ఈ విషయాన్ని ఆసుపత్రి సిబ్బందికి చెప్పింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌కుమార్ మచిలీపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆసుపత్రికి వచ్చి సీసీ కెమెరాలు పరిశీలించగా లక్ష్మి శిశువును తనతో తీసుకుపోయినట్టు తేలింది. ఈ సమయంలో ఆమెతో పాటు బాలుడు ఉన్నాడు. అపహరించిన శిశువును ఇంగ్లీష్‌పాలెంలోని తన ఇంటివద్దనే ఉంచింది. లక్ష్మి ఇంటికి వెళ్లిన పోలీసులు ఆదివారం తెల్లవారుజామున 5.30 అదుపులోకి తీసుకున్నారు. శిశువును తల్లికి అప్పగించారు. ఆసుత్రిలో ఇంతా జరుగుతున్నా పట్టించుకోని సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మితోపాటు ముగ్గురు స్టాఫ్‌నర్సులకు, వార్డులో పనిచేస్తున్న మరో ఇద్దరికి ఆసుపత్రి సూపరింటెండెంట్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కన్నబిడ్డ కనపడటంతో స్వరూప ఆనందానికి అవధులు లేవు. శిశువును అపహరించిన లక్ష్మి నుంచి పోలీసులు వివరాలు రాబట్టే పనిలో ఉన్నారు. ఆమెను గతకొన్ని రోజులుగా నర్సు వేషంలో వార్డులో తిరగడానికి ఎవరు సహకరించారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణచేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని గైనిక్ విభాగంలో నిఘాను పెంచుతామని ప్రజాదర్బార్‌లో మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.



పెట్రోలు కొలతలను పరిశీలిస్తున్న అధికారులు

గుడివాడలో పెట్రోలు బంకు సీజ్

కల్తీ పెట్రోలు అమ్మకాలు చేసిన గులాబ్‌చంద్ బంకు సీజ్

- అధికారుల తనిఖీలో నీళ్లు కలిసినట్టు గుర్తింపు
- రసాయనాల మోతాదులోనూ తేడాలు
- ఫిల్టర్ పేపర్ టెస్ట్‌లో కల్తీ నిర్ధారణ

గుడివాడ : కల్తీ పెట్రోలు అమ్మకాలతో వినియోగదారులను మోసగిస్తున్న 'షా గులాబ్‌చంద్ జీవావత్ అండ్ కో' పెట్రోల్ బంకును అధికారులు ఆదివారం సీజ్ చేశారు. పెట్రోల్‌లో నీళ్లు కలిసినట్టు, రసాయనాలు కూడా మోతాదుకు మించి కలిపినట్టు, స్టాక్‌లోనూ తేడాలు ఉన్నట్టు గుర్తించారు. హెచ్‌పీసీఎల్ అధికారులు శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని..

మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని అండతో నిన్నటి వరకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని 'షా కీర్తికుమార్ జీవావత్, అతని పార్టనర్ ఆనంద్ సాగించిన పెట్రో కల్తీ వ్యాపారానికి అధికారుల బృందం చెక్ పెట్టింది. తూనికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ రాజేంద్రప్రసాద్, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్లు ఎస్.వెంకటేశ్వరరావు, రంగారావు, ఇన్‌చార్జి ఏఎస్‌ఓ ప్రధాన్, హెచ్‌పీసీఎల్ అధికారులు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. 5 లీటర్ల కొలతతో 4 పర్యాయాలు పరీక్ష నిర్వహించారు. నాణ్యాతా ప్రమాణాలు పాటించడంలోనూ, స్టాక్‌లోనూ అమ్మకాల్లోనూ తేడాలున్నట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు గుర్తించారు. బంకులోని అండర్ గ్రౌండ్ ట్యాంకుల్లో పెట్రోల్‌ను బయటకు తీశారు. నాలుగు పెద్ద డ్రమ్ముల్లో నీళ్లతో కూడిన ఇథనాల్ బయటపడింది. పెట్రో నిబంధనల ప్రకారం బంకు నిర్వహించ డం లేదని తేల్చారు. పెట్రోల్ రసాయనాలు పరిమాణం కంటే అధికంగా ఉన్నాయని, నీళ్ల శాతం కూడా ఎక్కువగా ఉందని నిర్ధారించారు. (మిగతా 6లో)



హైదరాబాద్‌కు చెందిన భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు ఆదివారం బంగారు బోనం సమర్పించారు. కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఈ ఏడాదితో 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా కళాకారుల వివిధ రకాల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జోగిని నిషాక్రాంతి అమ్మవారి హావభావాలు ముఖంలో పలికించారు.



పమిడిముక్కల మండలం తాడంకి వద్ద విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి పక్కన వర్షపు నీటితో నిండి చెరువును తలపిస్తున్న సర్వీసు రోడ్డు

రెయిన్.. డ్రెయిన్..!

ఒకవైపు జోరువాన.. మరోవైపు నిండుతున్న డ్రెయిన్లు

రైతులు ఆశగా ఎదురుచూసిన వర్షాలు రానే వచ్చాయి. అన్నదాతల మోముల్లో ఆనందాన్ని తెచ్చాయి. ఆదివారం మధ్యాహ్నం నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. రానున్న మూడురోజులపాటు కోస్తాతీరం వెంబడి ఒకమోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ పాటికే వెదజల్లే పద్ధతిన వరినాట్లు వేసిన పొలాల్లోకి నీరు చేరింది. పంట కాలువలు, డ్రెయిన్లలో పూడికతీత, తూడు, గుర్రపుడెక్క పనులు పూర్తికాకపోవడంతో పొలాల్లోని నిల్వ నీరు బయటకు పోయేమార్గం లేదు. ప్రధానంగా లజ్జబండ, వడ్లమన్నాడు డ్రెయిన్లు అధ్వానంగా మారాయి. కాలువల నిర్వహణకు టెండర్లు పిలిచినా వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో పనులు మొదలు కాలేదు. వర్షాలు ఇంకా పెరిగితే వెదజల్లే పద్ధతిలో సాగైన వరి పొలాలు నీట మునిగే ప్రమాదముంది.

జిల్లాలో వర్షపాతం ఇదీ..

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8.30 గంటల వరకు పామర్రులో అత్యధికంగా 25.4 మిల్లీమీటర్లు, అత్యల్పంగా కోడూరులో 3.2 మిల్లీమీటర్లు, జిల్లా సగటు వర్షపాతం 9.5 మిల్లీమీటర్లుగా నమోదైంది. బాపులపాడులో 19.2 మిల్లీమీటర్లు, మొవ్వలో 18.2, గుడ్లవల్లేరులో 18.2, మోపిదేవిలో 12.2, పమిడిముక్కలలో 11.4, ఘంటసాలలో 11.4, ఉయ్యూరులో 11.2, గూడూరులో 10.8, గన్నవరంలో 10.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉంగుటూరులో 9.4, గుడివాడలో 8.8, అవనిగడ్డలో 8.6, తోట్లవల్లూరులో 8.4, పెడనలో 7.4, మచిలీపట్నంలో 7.4, నందివాడలో 7.2, కంకిపాడులో 6.2, పెనమలూరులో 5.4, చల్లపల్లిలో 4.2, నాగాయలంకలో 3.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : ఈ ఏడాది వేసవిలో పంట కాలువలు, డ్రెయిన్‌లలో పూడికతీత పనులు చేయలేదు. కాలువల నిర్వహణ పనులకు రూ.25 కోట్ల అంచనాలతో టెండర్లు పిలిచారు. గత రెండు, మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటకాలువలు, డ్రెయిన్‌లలో మేటవేసిన గుర్రపుడెక్క, తూడు తొలగింపు పనులు పూర్తిస్థాయిలో చేయడానికి వాతావరణ అనుకూలంగా లేదు. దీంతో ఖరీఫ్ సాగు ప్రారంభంలోనే రైతులకు కష్టాలు ఎదురయ్యే పరిస్థితులు వెంటాడుతున్నాయి.

- జిల్లాలోని పెడన, గూడూరు, బంటుమిల్లి, బందరు మండలాల్లో వెదజల్లే పద్ధతిలో నాట్లు పూర్తిచేసిన పొలాల్లో నీరు నిలిచిపోయింది. డ్రెయిన్లు ఎగదన్నడంతో మురుగునీరు త్వరితగతిన దిగువకు పోవడం లేదు.
- మొవ్వ మండలంలోని భీమనది, ఐనంపూడి, గేదెలకోడు డ్రెయిన్‌లలో ఇంకా పూడికతీత పనులు ప్రారంభించలేదు. ఈ డ్రెయిన్‌లలో తూడు, గుర్రపుడెక్క పెద్దఎత్తున పేరుకుపోయింది.
- కాజ, కోసూరు తదితర గ్రామాల్లో వెదజల్లే పద్ధతిన వరినాట్లు వేసిన పొలాల్లో వర్షపునీరు చేరింది. మరో రెండు, మూడురోజులపాటు వర్షం కురిస్తే ఈ పొలాల్లో రోజుల వయసున్న వరిపైరు నీట మునుగుతుందని రైతులు భయపడుతున్నారు.
- ఘంటసాల, చల్లపల్లి మండలాల్లోని పొలాల్లో మురుగునీటిని సముద్రంలో కలిపే గుండేరు డ్రెయిన్‌లో గుర్రపుడెక్క పేరుకుపోయింది. ఈ డ్రెయిన్‌లో ఇంతవరకు గుర్రపుడెక్క, నాచులను తొలగించే పనులను ప్రారంభించలేదు.
- పెడన, గుడివాడ నియోజకవర్గాల్లోని లజ్జబండ, చంద్రయ్య డ్రెయిన్, వడ్లమన్నాడు డ్రెయిన్‌లు తూడు, గుర్రపుడెక్కతో నిండిపోయాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ఈ డ్రెయిన్‌లు పొంగి ప్రవహిస్తున్నాయి.
- గూడూరు మండలంలోని గూడూరు, తరకటూరు, శారదాయిపేట, కంకటావ, కత్తులవానిపాలెం, ఆకులమన్నాడు తదితర గ్రామాల్లో వెదజల్లిన పద్ధతిలో వేసిన వరిపైరు నీటమునిగే దశలో ఉండటంతో రైతులు గందరగోళానికి గురవుతున్నారు.

వేసవిలో చేపట్టాల్సిన కాలువలు, డ్రెయిన్‌ల నిర్వహణ శూన్యం

- ఏపుగా పెరిగిన నాచు, తూడు, గుర్రపుడెక్క
- వర్షపు నీరు పొలాల్లోకి ఎగదన్నుతున్న వైనం
- వెదజల్లే పద్ధతిలో సాగైన వరి పొలాలకు ముప్పు
- డ్రెయిన్ల శుభ్రత తక్షణమే అవసరం
- వర్షాలు కొనసాగితే సాగుకు ఆటంకం
- మరో మూడ్రోజులపాటు కోస్తాతీరం వెంబడి వర్షాలు

అధ్వానంగా లజ్జబండ, వల్లమన్నాడు డ్రెయిన్‌లు

గూడూరు, పెడన, బంటుమిల్లి, బందరు మండలాల్లోని వేలాది ఎకరాల్లోని మురుగు నీటిని సముద్రంలో కలిపే లజ్జబండ, డ్రెయిన్‌లో ఈ ఏడాది వేసవిలో పూడికతీత, గుర్రపుడెక్క, నాచులను తొగించే పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించలేదు. గూడూరు మండలం జాతీయ రహదారి వద్ద ప్రారంభమై పెడన, బందరు, బంటుమిల్లి మండలాల మీదుగా 24 కిలోమీటర్ల మేర ప్రయాణించి బందరు మండలం కానూరు వద్ద ఈ డ్రెయిన్ సముద్రంలో కలుస్తుంది. ఈ డ్రెయిన్‌కు తాత్కాలిక పనులు మినహా, పూర్తిస్థాయిలో పూడికతీత పనులు చేసి 16 సంవత్సరాలు అవుతోంది. కిక్కిస, జమ్ము, గుర్రపుడెక్క, నాచులతో పూడుకుపోయింది. నీటి ప్రవాహానికి అడ్డుగాఉన్న జమ్ము, గుర్రపు డెక్కలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

- వడ్లమన్నాడు డ్రెయిన్‌లో పూడికతీత పనులు చేయలేదు. ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు ఈ డ్రెయిన్‌లో మరింతగా గుర్రపుడెక్క, జమ్ము ఏపుగా పెరిగి నీటి ప్రవాహనికి అడ్డుగా మారాయి.
- పెడన నియోజకవర్గంలో ఆదివారం పర్యటనకు వచ్చిన ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌లకు రైతులు వడ్లమన్నాడు డ్రెయిన్ వంతెన వద్ద ఆపి పూడికతీత పనులు చేయకుంటే ఇబ్బందులు పడతామని, త్వరితగతిన పనులు చేయించాలని అధికారులకు సూచించారు.



లజ్జబండ డ్రెయిన్‌లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న జమ్ము, తుంగ

వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు దొరికినంత ఇసుక దోచుకున్నారు. ఇష్టారీతిన అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇది ప్రత్యక్షంగా కనిపించిన దోపిడీ. ఇసుక క్వారీల సబ్ లీజు పేరుతో పరోక్షంగానూ భారీ దోపిడీకి తెగబడ్డారు. జైప్రకాశ్ వెంచర్స్ నుంచి తాము ఇసుక తవ్వకాలను సబ్ లీజుకు తీసుకున్నామంటూ కొందరు వ్యక్తులు రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వసూలు చేశారు. వారిలో అప్పటి మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ సోదరుడు వెలంపల్లి రఘు నరసింహరాజు కూడా ఉన్నారు. అప్పట్లో ఆయనపై భవానీపురంలో ఎఫ్ఐఆర్ నంబరు 295/2021తో నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కేసు నమోదైంది. పోలీసులు కేసును పక్కదారి పట్టించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ కేసులో బాధితుడిగా ఉన్న కె.చంద్రశేఖర్ సీఎం చంద్రబాబును కలిసి కేసును పునర్విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ కేసును తిరగదోడి అసలు దోషులు ఎవరో నిగ్గు తేల్చేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.



వెలంపల్లీ... ఇదేం లొల్లి!

వెలంపల్లి సోదరుడిపై కేసు పునర్విచారణ

2021లో భవానీపురంలో చీటింగ్ కేసు నమోదు

- ఇసుక రీచ్‌ల సబ్‌లీజుల పేరుతో పలువురికి టోకరా
- సబ్ లీజు కావాలంటూ వెళ్లిన జేపీ వెంచర్స్ ప్రతినిధి
- రూ.40 కోట్లు ఇస్తే సబ్ లీజుకు ఇస్తామని బేరం
- నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టిన జేపీ వెంచర్స్ ప్రతినిధి
- వెలంపల్లి సోదరుడితోపాటు పలువురు బడాబాబుల పేరుతో ఎఫ్ఐఆర్
- అప్పటి సీఎం పేషీ నుంచి ఒత్తిళ్లతో పక్కదారి పట్టిన కేసు

అమాయకుడిని ఇరికించేసి బడాబాబులను తప్పించేశారు

- తాజాగా సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేసిన బాధితుడు
- కేసును తిరగదోడుతున్న పోలీసులు

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త ఇసుక పాలసీ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇసుక తవ్వకాలను గంపగుత్తగా జైప్రకాశ్ వెంచర్స్‌కు కట్టబెట్టేసింది. కొత్త ఇసుక పాలసీ వచ్చే సమయానికి తీవ్రమైన ఇసుక కొరత నెలకొని భవన నిర్మాణ రంగం కుప్పకూలిపోయింది. ఈ నేపథ్యంలో ఇసుకకు ఉన్న డిమాండ్‌ను సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారులు రకరకాల ఎత్తుగడలతో రంగంలోకి దిగారు.

జేపీ వెంచర్స్ నుంచి ఇసుక క్వారీలను సబ్ లీజుకు తీసుకున్నామని ఆసక్తి కల వ్యక్తులు ముందుకొస్తే వారికి క్వారీలను సబ్ లీజుకు ఇస్తామని గత ప్రభుత్వంలో కొందరు వ్యక్తులు రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఇసుక వ్యాపారులను ఆకర్షించి వారి నుంచి డబ్బు వసూలు చేయడం మొదలుపెట్టారు. ఈ విషయం అప్పటికే ఇసుక కాంట్రాక్ట్ దక్కించుకున్న జైప్రకాశ్ వెంచర్స్‌కు తెలియడంతో వారి ప్రతినిధి ఒకరు రంగంలోకి దిగారు. 2021 జూన్ 3న జేపీ వెంచర్స్ ఫైనాన్స్ మేనేజర్ విశ్వనాథన్ సతీశ్ విజయవాడ సమీపానున్న గొల్లపూడిలోని ఓ రియల్ ఎస్టేట్ ఆఫీసులో కొందరు వ్యక్తులతో సమావేశమయ్యారు. తనను తాను ఇసుక వ్యాపారిగా పరిచయం చేసుకున్నారు. తనకు కృష్ణాజిల్లాలో ఇసుక రీచ్‌లు సబ్ లీజుకు కావాలని వారిని అడిగారు. దానికి ఆ వ్యక్తులు తమకు రూ.40 కోట్లు ఇస్తే ఇస్తామన్నారు.

● వ్యాపారమంతా మాదే..

జేపీ వెంచర్స్ బినామీ కంపెనీ అని ఇసుక వ్యాపారం అంతా తన అన్న వెలంపల్లి శ్రీనివాస్, సీఎం జగన్ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నడుస్తుందని అక్కడే ఉన్న వెలంపల్లి సోదరుడు రఘు సదరు ప్రతినిధికి తెలిపారు. ఇదంతా బోగస్ బాగోతమని అర్థమైన విశ్వనాథన్ సతీశ్ డబ్బులు తీసుకొస్తానని బయటకు వచ్చి నేరుగా భవానీపురం పోలీసుస్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదుపై 2021 జూన్ 4న వెలంపల్లి శ్రీనివాస్ సోదరుడు రఘుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వెలంపల్లి రఘుతోపాటు విశాఖపట్నంకు చెందిన వ్యాపారి కొప్పురావూరి ప్రవీణ్ కుమార్, గుంటూరుకు చెందిన వ్యాపారి మల్లంపాటి శ్రీనివాసరావు, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగి ముక్కొల్లు నాగమల్లేశ్వరరావు, కర్రి సురేంద్రనాథ్ రెడ్డి ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా ఉన్నారు. వీరిలో ప్రవీణ్, శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు వెలంపల్లి శ్రీనివాసరావుకు సన్నిహితులు. వీరిపై 120(బి), 420, 467, 468, 471 సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. అయితే 24 గంటలు గడవకముందే సీను మారిపోయింది. ఈ కేసులో ఉన్నవారంతా వైసీపీ నేతలకు సన్నిహితులు కావడంతో ఆ ఎఫ్ఐఆర్‌ను పోలీసులు పక్కన పెట్టేశారు. మూడు సంవత్సరాలు గడిచినా ఆ ఎఫ్ఐఆర్‌పై చార్జిషీట్ దాఖలు చేయలేదు. పైగా కేసును పక్కదారి పట్టించేందుకు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కె.చంద్రశేఖర్‌రావు అనే వ్యక్తిపై 2021 జూన్ 8న 495/2021 నంబరుతో మరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు మొత్తాన్ని అతనిపైకి నెట్టేశారు.

చంద్రబాబుకు మొరపెట్టుకున్న బాధితుడు

ఈ మొత్తం ఎపిసోడ్‌లో బాధితుడిగా ఉన్న చంద్రశేఖర్ ఇటీవల సీఎం చంద్రబాబును కలిశారు. వెలంపల్లి సోదరుడు రఘు ఆధ్వర్యంలో జరిగిన ఇసుక చీటింగ్ వ్యవహారాన్ని ఆయనకు వివరించి తనకు న్యాయం చేయాలని కోరారు. దీంతో ఈ కేసును పునర్విచారించేందుకు విజయవాడ పోలీసులు సిద్ధమవుతున్నారు.







కోలాహలంగా..

దుర్గమ్మకు బంగారు బోనం సమర్పణ

వన్‌టౌన్, జూలై 14: ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు హైదరాబాద్‌కు చెందిన భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బంగారు బోనం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు. హైదరాబాద్ నుంచి బంగారుబోనంతో 1050 మంది వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.



భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో కోలాహలంగా తెస్తున్న బంగారు బోనం



కిటకిటలాడుతున్న క్యూలైన్లు

దుర్గమ్మకు లక్ష్మీకాసుల బంగారు హారం

దుర్గమ్మ అలంకరణ నిమిత్తం గుంటూరుకు చెందిన ఎస్.హనుమాన్, ఎస్‌వీఆర్ఎల్ జ్యోతి, కుటుంబ సభ్యులు ఆదివారం 71 గ్రాముల లక్ష్మీ కాసుల బంగారు హారాన్ని కానుకగా సమర్పించారు. ఈవో రామారావును కలిసి హారాన్ని అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు.



ఈవో రామారావుకు హారాన్ని అందజేస్తున్న ఎస్.హనుమాన్, ఎస్‌వీఆర్ఎల్ జ్యోతి

దుర్గమ్మను దర్శించుకున్న 52 వేల మంది

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను 52 వేల మందికి పైగా భక్తులు ఆదివారం దర్శించుకున్నారు. 4350 మందికి పైగా భక్తులు ఆషాఢ సారెలు సమర్పించారు. వర్షం కురుస్తున్నప్పటికీ ఆదివారం, అష్టమి తిథి సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. ధర్మపథం వేదికపై హైదరాబాద్‌కు చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ శంకరమంచి ఆదిలక్ష్మి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహూతులను అలరించింది.

నేటితో వారాహి నవరాత్రులు ముగింపు

ఈనెల 6వతేదీ నుంచి దుర్గగుడిలో నిర్వహిస్తున్న వారాహి నవరాత్రులు సోమవారంతో ముగియనున్నాయి. ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

దుర్గగుడికి ఆదాయం రూ.51.16లక్షలు

దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు విశేషంగా విచ్చేశారు. దేవస్థానానికి సాయంత్రం 7 గంటల వరకు వివిధ టికెట్ల ద్వారా సమకూరిన ఆదాయాన్ని ఈవో కేఎస్ రామారావు ఒక ప్రకటనలో వెల్లడించారు. రూ.500 దర్శనం టికెట్ల టికెట్ల ద్వారా రూ.15,31,500, రూ.300 టికెట్ల ద్వారా రూ.4,79,100, రూ.100 టికెట్ల ద్వారా రూ.6,05,300 ఆదాయం సమకూరింది. కేశఖండన శాలలో 2611 మంది తల నీలాలు సమర్పించారు. విరాళాల ద్వారా రూ.9,32,753 ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు.

దుర్గమ్మ సేవలో దేవదాయ కమిషనర్

కనకదుర్గమ్మను దేవదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కమిషనర్ ఎస్.సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఈవో కేఎస్ రామారావు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈవో ఆయనకు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మచిలీపట్నానికి మహర్దశ

- రూ.70 వేల కోట్లతో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ రాక
- రూ.58 కోట్లతో డ్రెయిన్లు, అభివృద్ధి పనులు: కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూలై 14: "మచిలీపట్నానికి మహర్దశ రాబోతోంది. రూ.58 కోట్లతో అమృత పథకం కింద డ్రెయిన్లు, అభివృద్ధి పనులు చేస్తాం. రూ.70 వేల కోట్లతో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ రాబోతోంది. బందరును ఉపాధి అవకాశాల నగరంగా తీర్చిదిద్దుతాం." అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం టీడీపీ మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. వర్షం కురుస్తున్నప్పటికీ వినతిపత్రాలు ఇచ్చేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. టీటీడీ కల్యాణ మండపానికి మరమ్మతులు చేయించాలని పీవీ ఫణికుమార్ తదితరులు వినతిపత్రమిచ్చారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘ నాయకుడు తమ్ము నాగరాజు, బి.వి.మల్లికార్జునరావు వినతిపత్రమిచ్చారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు కావాలంటూ ప్రజలు దరఖాస్తులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 16,500 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. ఆస్పత్రిలో పసికందును అపహరించిన కేసులో నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, ఇలియాస్‌పాషాపాల్గొన్నారు.



ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర



మొహర్రం సందర్భంగా ముజావర్లకు చెక్కులు అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి


ముస్లింల అభ్యున్నతికి కృషి

- మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి

మచిలీపట్నం, జూలై 14(ఆంధ్రజ్యోతి): ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. మొహర్రం సందర్భంగా బిస్మిల్లాఖాన్ షాదీఖానాలో 123 ఆస్థానాల ముజావర్లకు రూ.5వేల చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఎంపీ బాలశౌరితో కలిసి ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. హైదరాబాద్ తర్వాత మచిలీపట్నంలోనే భారీగా మొహర్రంను పాటిస్తారని మంత్రి అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ముస్లింలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది మసీదులకు మరింతగా నగదు పెంచి ఇస్తామన్నారు. "ముస్లింలను ప్రభుత్వం ద్వారా అన్నివిధాల ఆదుకుంటాం. రెండు, మూడేళ్లలో మచిలీపట్నంలో ముస్లింల కోసం రూ.1.10 కోట్లతో కమ్యూనిటీహాల్‌ను నిర్మిస్తాం. ఈద్గా ప్రహరీ నిర్మాణానికి రూ.25 లక్షలను కేటాయిస్తా." అని ఎంపీ వల్లభనేని బాలశౌరి హామీ ఇచ్చారు. మైనారిటీ సంక్షేమశాఖ జిల్లా అధికారి షమీఉన్నీసా, వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, టీడీపీ నేతలు ఇలియాస్‌పాషా, అమీర్ పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనతో బందరు, పెడన అభివృద్ధి

పెడన రూరల్: పరిశ్రమల స్థాపనతోనే మచిలీపట్నం, పెడన పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. పెడనలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో కలిసి నియోజకవర్గస్థాయి కూటమి నాయకుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బందరు, పెడన పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తానని బాలశౌరి తెలిపారు. రూ.70 వేల కోట్లతో బీపీసీఎల్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని, పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. పోలవరం పూర్తయితే వ్యవసాయానికి నీటికరువు ఉండదన్నారు. పెనమలూరు, మోపిదేవి వద్ద రెండు డ్యామ్‌లు నిర్మిస్తే జిల్లాలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. వైసీపీ పాలనలో ప్రజాప్రతినిధులు, నాయకులు అభివృద్ధిని గాలికొదిలేశారని, దోచుకోవడమే పరమావధిగా పనిచేశారని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆరోపించారు. చేనేత, కలంకారి, మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలను నాయకులు సత్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, పంచకర్ల సురేష్, బండ్రెడ్డి రామకృష్ణ, బొడ్డు వేణుగోపాలరావు, పడవల కొండలరావు, శలపాటి వీరప్రసాద్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




పెడనలో మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కృష్ణలంక, జూలై 14: కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి వినతుల స్వీకరిస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్, మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు. అధికారులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అర్జీలు స్వీకరిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

దివిసీమకు పట్టిసీమ నీరు

- మోపిదేవి వార్పు వద్ద పూజలు చేసి గోదావరి జలాలు విడుదల చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- వైసీపీ ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం



మోపిదేవి వార్పు వద్ద దివిసీమకు సాగునీటిని విడుదల చేస్తున్న మండలి బుద్ధప్రసాద్

మోపిదేవి, జూలై 14: "నీటిపారుదల రంగాన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. కనీసం అక్విడెక్ట్ లాకులకు మరమ్మతులు కూడా చేయలేదు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు తీసుకున్న వెంటనే పట్టిసీమను పునరుద్ధరించి కృష్ణాడెల్టాకు గోదావరి జలాలను అందించారు. వచ్చే ఏడాది ఖరీఫ్ సీజన్‌కల్లా పెండింగ్‌లో ఉన్న పనులన్నీ చేస్తాం." అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టంచేశారు. పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజీ నుంచి కేఈబీ కెనాల్‌కు వచ్చిన గోదావరి జలాలను దివిసీమ ప్రాంతంలోని దిగువ ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాల కోసం ఆదివారం మోపిదేవివార్పు వద్ద పూజలు చేసి ఆయన విడుదల చేశారు. ప్రకాశం బ్యారేజీ నుంచి దివిసీమ ప్రాంతానికి ప్రస్తుతం 90 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని తెలిపారు. కృష్ణాడెల్టాకు సాగు, తాగు నీటిని అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దివిసీమలో చివరి ప్రాంతాలైన నాగాయలంక, కోడూరు మండలాల్లో గత ఏడాది పంటలు వేయక నాలుగువేల ఎకరాలు సాగు చేయలేదన్నారు. ప్రస్తుతం వాటిని సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఏ ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోకూడదనే టీడీపీ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ప్రతీ చేనుకు నీరు, ప్రతీ చేతికి పని నినాదంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాల కనుగుణంగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాటన్ దొర విగ్రహానికి నివాళులర్పించారు. ఇరిగేషన్ డీఈఈ రవికిరణ్, ఏఈలు పి.వెంకటేశ్వరరావు, కె.ఎస్.జనార్దన్, జనసేన నాయకులు మత్తి వెంకటేశ్వరరావు, రాయపూడి వేణుగోపాలరావు, బాసు నాంచారయ్యనాయుడు, పూషడపు రత్నగోపాల్, టీడీపీ నేతలు నడకుదుటి జనార్దనరావు, మోర్ల రాంబాబు, బండే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుండెపోటుతో టీడీపీ నేత అన్నే రామకృష్ణ మృతి

- నేడు గొల్లపూడిలో అంత్యక్రియలు



గొల్లపూడి, జూలై 14: గొల్లపూడికి చెందిన టీడీపీ నేత అన్నే రామకృష్ణ(రాము)(54) గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. శనివారం సాయంత్రం గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు విజయవాడలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఆయన అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. సోమవారం గొల్లపూడిలో ఆయన నివాసంలో ఉదయం 11 గంటలకు అంత్య క్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చంద్రబాబు, లోకేశ్ సంతాపం

అన్నే రామకృష్ణ అకాల మరణంపై సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. టీడీపీలో కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ విభాగంలో సమర్థవంతంగా పనిచేసిన రామకృష్ణను ఓటర్ రామకృష్ణ అని పిలిచేవారని చంద్రబాబు ఎక్స్‌లో పేర్కొన్నారు. రామకృష్ణ కుటుం సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రామకృష్ణ మృతి తనను కలచి వేసిందని, టీడీపీ కోసం రామకృష్ణ అహర్నిశలు కష్టపడే వారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



గొల్లపూడిలో అన్నే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దేవినేని ఉమా

రామకృష్ణ మరణం బాధాకరం: దేవినేని ఉమా

అన్నే రామకృష్ణ అకాలమరణం బాధాకరమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలోని పార్టీ కార్యాలయంలో రామకృష్ణ చిత్రపటానికి ఉమా పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రాజశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడిట్ డిపార్టుమెంట్‌లో రెగ్యులర్ డైరెక్టర్‌ను నియమించాలి

- స్టేట్ ఆడిట్ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీధర్

గన్నవరం, జూలై 14: పదేళ్ల నుంచి స్టేట్ ఆడిట్ డిపార్టుమెంట్‌లో రెగ్యులర్ డైరెక్టర్ లేకుండా ఇన్‌చార్జిలతోనే కాలం గడుపుతున్నారని దీని వలన ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావటం లేదని స్టేట్ ఆడిట్ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీధర్ అన్నారు. గన్నవరంలోని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ హాలులో ఆదివారం నిర్వహించిన స్టేట్ ఆడిట్ ఎన్జీవో సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ స్థాయిలో కార్యాలయాలు లేకపోవటం, జిల్లాలో ఒకే కార్యాలయం ఉండడంతో జిల్లాలో పనిచేసే ఆడిట్ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతి రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆడిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. 23ఏళ్ల నుంచి సీనియర్ ఆడిటర్లకు ప్రమోషన్లు లేవన్నారు. అదనపు పోస్టులు మంజూరు చేస్తే ఆడిట్‌లో వెరిఫికేషన్ మెరుగు పడుతుందన్నారు. పోస్టులు వస్తే ప్రమోషన్లు వస్తాయన్నారు. బదిలీల్లో ఆన్‌లైన్, కౌన్సెలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ప్రీ ఆడిట్ విధానాలు రావటంతో ల్యాప్‌ట్యాప్‌లు ఇవ్వాలన్నారు. టీఏ నగదు సకాలంలో రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడిట్ డిపార్టుమెంట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యక్షుడు సీహెచ్ రామలింగేశ్వరరావు, కార్యదర్శి ఎస్.రాఘవేంద్ర, పి.శ్రీనివాసరావు, సి.అంజయ్యనాయుడు పి.హరికృష్ణ పాల్గొన్నారు.

గల్లంతైన మైలాశ్రీను మృతదేహం లభ్యం

మచిలీపట్నం, జూలై 14(ఆంధ్రజ్యోతి): చేపలవేటకు వెళ్లి మచిలీపట్నం 31వ డివిజన్ శివారున ఉన్న మంగలేరు డ్రెయిన్‌లో శనివారం రాత్రి గల్లంతైన మైలా శ్రీను మృతదేహం ఆదివారం లభ్యమైంది. ఇనగుదురుపేట పోలీసులు, ఫైర్ స్టేషన్ సిబ్బంది. గజ ఈతగాళ్ల సాయంతో వెతికి మృతదేహాన్ని బయటకు తీయించారు. మచిలీపట్నం తహసీల్దార్ వెంకటేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని మచిలీపట్నం సర్వజనాసుపత్రికి తరలించారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.



మృతదేహాన్ని నీటిలో నుంచి బయటకు తెస్తున్న గజ ఈతగాళ్లు

బ్రైట్ కెరీర్ గ్రూప్ సీఈవో, మేనేజర్లను అరెస్టు చేయాలి

- బాధితులకు న్యాయం చేయాలి: ఏఐవైఎఫ్

వన్‌టౌన్, జూలై 14: హనుమాన్‌పేటలోని బ్రైట్ కెరీర్ గ్రూప్ సంస్థ సీఈవో విష్ణుచౌదరి, మేనేజర్లు విజయేంద్రసింగ్, ఆకాష్ సింగ్‌లను అరెస్టు చేయాలని ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు లంక గోవిందరాజులు డిమాండ్ చేశారు. హనుమాన్‌పేటలోని దాసరిభవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ ఉద్యోగాలిప్పిస్తాననడంతో నమ్మి డబ్బు చెల్లించి మోసపోయిన బాధితుల వాయిస్‌కాల్‌ను విలేకరుల సమావేశంలో ఆయన వినిపించారు. యూఏఈ, కాంగో, సౌదీ, ఖతర్, వెస్టుఆఫ్రికాతో పాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, ఒడిస్సా, భువనేశ్వర్, నాగపూర్, పూణే, ముంబాయిలోని బాధితులు కూడా మాట్లాడారు. విష్ణుచౌదరి, విజయేంద్రసింగ్, ఆకాష్‌సింగ్‌లు నెదర్లాండ్‌లోని ఆర్మో ఇంజనీరింగ్ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగాలిప్పిస్తామని నెలకు రూ.2,89,000(3వేల యూరోలు) చొప్పున జీతం ఇప్పిస్తామని చెప్పి 120 మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి మరో 500 మంది వద్ద నుంచి రూ.75వేల చొప్పున వసూలు చేశారన్నారు. ఆరోగ్య పరీక్షలు, దేహ ధారుఢ్య పరీక్షలు పూర్తి చేసుకుని ఉద్యోగాల నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో సంస్థ యాజమాన్యం ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిందని, కార్యాలయాన్ని మూసివేసి నిరుద్యోగులను నట్టేట ముంచిందని ఆరోపించారు. సంస్థ చేసిన మోసం కారణంగా నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగేంత వరకు తాము పోరాడతామని, రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేస్తామనని హెచ్చరించారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న సంస్థలపై జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరికాదన్నారు. ఈనెల 19, 20, 21 తేదీల్లో దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి, డీజీపీలను కలిసి వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు. సింగంశెట్టి మోహనప్రసాద్, గాడి అజయ్, హరీష్ పాల్గొన్నారు.

టీడీపీ నేత ఏమినేని కుటుంబంలో తీవ్ర విషాదం

- రోడ్డు ప్రమాదంలో మనవడి దుర్మరణం
- మూడో కుమారుడు, కోడలికి తీవ్రగాయాలు

తోట్లవల్లూరు, జూలై 14: వల్లూరుపాలెం టీడీపీ నేత ఏమినేని వెంకటేశ్వరరావు కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆదివారం మంగళగిరి బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో 16 నెలల ఆయన మనవడు వెంకట్‌సాత్విక్ దుర్మరణం చెందాడు. వెంకటేశ్వరరావు మూడో కుమారుడు గణేష్ ఆదివారం గుంటూరులోని అత్తవారింటికి భార్య శ్రీలక్ష్మి, కుమారుడు వెంకట్‌సాత్విక్‌తో కలిసి సొంత ఆటోలో బయలుదేరాడు. సర్వీస్ రోడ్డు నుంచి ఓ కారు మంగళగిరి బైపాస్ రోడ్డుపైకి వస్తుందని ఆటోను స్లో చేశారు. దీంతో వెనుక నుంచి మరో కారు ఆటోని ఢీకొట్టింది. దీంతో ఆటో సర్వీస్ రోడ్డు నుంచి బైపాస్ రోడ్డుపైకి వచ్చిన కారుపైకి దూసుకెళ్లింది. ఆటోలో తల్లి శ్రీలక్ష్మి ఒడిలో ఉన్న బాలుడు వెంకట్ సాత్విక్ ఎగిరి రోడ్డుపై పడి ప్రాణాలు కోల్పోయాడు. తీవ్ర గాయాలైన గణేష్, శ్రీలక్ష్మిని చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వెంకటసాత్విక్ మృతదేహాన్ని మంగళగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



మృతిచెందిన 16 నెలల బాలుడు వెంకట్ సాత్విక్(ఫైల్)

గన్నవరం-ముంబై విమానం రద్దు

- ప్రయాణికుల ఆందోళన

గన్నవరం, జూలై 14: గన్నవరం నుంచి ముంబై వెళ్లవలసిన ఎయిర్ఇండియా విమానం నిలిచిపోయింది. రోజూ ముంబై నుంచి గన్నవరం విమానాశ్రయానికి సాయంత్రం 5.40 గంటలకు వచ్చి రాత్రి 7.20 గంటలకు వెళుతుంది. ఆదివారం ముంబై నుంచి వచ్చిన విమానం తిరిగి వెళ్లే సమయంలో సాంకేతిక సమస్య వచ్చినట్టు పైలెట్ గుర్తించాడు. దీంతో విమానం రద్దుచేసినట్టు అధికారులు తెలిపారు. ముంబైకి 171 మంది ప్రయాణికులు వెళ్లాల్సి ఉండగా వారిలో చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఉన్నారు. విమానం రద్దు కావడంపై ప్రయాణికులు ఆందోళన చేశారు. తాము ముంబై నుంచి వివిధ దేశాలకు వెళ్లాల్సి ఉందని, మా పరిస్థితి ఏంటని ఎయిర్ ఇండియా సిబ్బందిని నిలదీశారు. కొద్దిసేపు విమానాశ్రయంలో గందరగోళం నెలకొంది. కొందరు కార్లలో హైదరాబాద్ వెళ్లి అక్కడ నుంచి ప్రత్యామ్నాయ విమానంలో ముంబై వెళ్లేందుకు బయలుదేరారు. ముంబై విమానం రద్దుకావడంతో ప్రయాణికులు లక్షలాది రూపాయలు నష్టపోవాల్సి వచ్చింది.



సీపీ రాజశేఖర్‌బాబుకు శుభాకాంక్షలు చెబుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

సీపీకి శుభాకాంక్షలు

కృష్ణలంక, జూలై 14: నూతన పోలీసు కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి.రాజశేఖర్ బాబును ఆదివారం ఆయన కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కమిషనరేట్‌లో సీపీ తనిఖీలు

విజయవాడ, జూలై 14(ఆంధ్రజ్యోతి): నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్వీ రాజశేఖర్‌బాబు కమిషనరేట్‌లోని వివిధ విభాగాలను ఆదివారం పరిశీలించారు. స్పెషల్‌బ్రాంచ్, పాస్‌పోర్ట్ వింగ్, సిటీ క్రైమ్ రికార్డుబ్యూరో, సైబర్ సెల్, ఐటీ కోర్ వింగ్, ఫింగర్ ప్రింట్ యూనిట్‌తోపాటు పరిపాలనా విభాగాన్ని పరిశీలించారు. ఆయా విభాగాల అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీసీపీ చక్రవర్తి, ఏసీపీలు ప్రసాద్, పార్థసారథి ఉన్నారు.

కమిషనరేట్‌కు కృష్ణలంక ఇన్‌స్పెక్టర్

కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ ఆకుల మురళీకృష్ణను కమిషనరేట్‌కు అటాచ్ చేస్తూ సీపీ రాజశేఖర్‌బాబు ఆదేశించారు. ఆదివారం రాత్రి పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీటీఎన్ఎస్‌ను ఓపెన్ చేయలేకపోవడం, ఎస్‌హెచ్‌వో రోల్ గురించి ఇన్‌స్పెక్టర్ చెప్పలేకపోయారు. ఇన్వెస్టిగేషన్‌లో ట్రాకర్‌లో మహిళలపై జరిగే నేరాలకు సంబంధించిన వివరాలు, సీసీ కెమెరాల వివరాలు చెప్పలేకపోవడంతో కమిషనరేట్‌లో రిపోర్టు చేయాలని సీపీ ఆదేశించారు.

గుడివాడలో పెట్రోలు బంకు సీజ్

(ఐదో పేజీ తరువాయి)

● ఫిల్టర్ పేపర్ టెస్ట్‌లో విఫలం

తూనికలు, కొలతల శాఖ అధికారులు నిర్వహించిన ఫిల్టర్ పేపర్ టెస్ట్‌లో నెగిటివ్ వచ్చింది. ఫిల్టర్ పేపర్‌పై రెండు చుక్కల పెట్రోలు పోసి టెస్ట్ చేశారు. 120 సెకన్ల వ్యవధిలోనే ఫిల్టర్ పేపర్ తిరిగి పూర్వ స్థితికి రావలసి ఉంది. దాదాపుగా 10 నిమిషాలు సమయం పట్టింది. కల్తీ జరగడం వల్లే ఫిల్టర్ పేపర్ పెట్రోల్‌ను గ్రహించలేదని, అమ్మకాలు సాగించిన ట్యాంకు విఫలమైనట్టు అధికారులు తెలిపారు.

● పెట్రో కంపెనీ ప్రతినిధులు లేకుండానే..

శనివారం రాత్రి హెచ్‌పీసీఎల్ సేల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు సదరు పెట్రో పంపు నుంచి అమ్మకాలను పూర్తిగా నిలిపివేశారు. దీంతో ఆదివారం కంపెనీ సేల్స్ ఆఫీసర్ ఆదేశాలతో కంపెనీ కాంట్రాక్టర్ సమక్షంలో ట్యాంకును తెరిచారు. పెట్రోలను సేకరించగా నాలుగు పెద్ద డ్రమ్ముల్లో నీళ్లు కలిసిన ఇథనాల్ బయటపడింది. ఏరియా సేల్స్ ఆఫీసర్ లేకుండా ట్యాంకులు ఓపెన్ చేయడం పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

● పెట్రో శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపుతున్నాం

పెట్రో ట్యాంకుల్లో నీటిశాతం ఎక్కువగా ఉంది. జిల్లా పౌరసరఫరాల అధికారి ఆదేశాలతో పెట్రో శాంపిల్స్‌ను సేకరించి కొండపల్లిలోని ల్యాబ్‌కు పంపుతున్నాం. పెట్రోల్‌లో జరిగిన కల్తీపైన విచారణ చేస్తున్నాం.

- కెవిన్ హితేష్, ఏరియా సేల్స్ ఆఫీసర్

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	116, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230

నెక్ కోడిగుడ్డు ధర
విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.55

గ్రామాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

కందలంపాడు (కంకిపాడు), జూలై 14 : గ్రామాభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు గ్రామస్థులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని కందలంపాడులో దాత వెలగపూడి ఆజాద్ ఆర్థికసాయం రూ. 1.70 లక్షలతో పునఃనిర్మించిన కమ్యూనిటి హాల్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో రోడ్లు, కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామంలోని పెద్దలు వెలగపూడి ఆజాద్ లాంటి వారు ముందుకొచ్చి గ్రామాభివృద్ధిలో సహకరించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుదిమళ్ల రవీంద్ర, అన్నే ధనయ్య, మొవ్వా నరేష్, వెలగపూడి వెంకటరమణ, మొవ్వా కొండా తదితరులు పాల్గొన్నారు.

విద్యాదానం ఎంతో విలువైనది



ఆర్థిక సాయం అందజేస్తున్న వెంకటేశ్వరరావు, వణుకూరు విక్రమ్

కంకిపాడు, జూలై 14 : అన్ని దానాల్లోకల్లా విద్యాదానం ఎంతో విలువైందని నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు, టీఎన్‌యూఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న దొండపాటి సుబ్రహ్మణ్యం పిల్లల చదువుకు ఆదివారం ఆయన ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరిచేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని సంఘం ప్రతినిధులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు వణుకూరు విక్రమ్, కో - కన్వీనర్ పులిగేటి రామానుజ తదితరులు పాల్గొన్నారు.

శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ఉయ్యూరు, జూలై 14 : రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి విడుదల చేసిన 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగాల్లో కలవపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థులు విశేషప్రతిభ కనపరచినట్టు కళాశాల కరస్పాండెంట్ ఎస్‌వీ రమణ ఆదివారం తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెకానిక్ లెర్నింగ్ విభాగాల్లో ఎస్.శ్రావణి 98 శాతం, కె.నవ్యశ్రీ 97 శాతం, ఎ.జాహ్నవి 97 శాతం, ఆర్.బ్రహ్మజ, ఏ జేబీ బెర్లిన, బి.సౌమ్య 96శాతం మార్కులు సాధించినట్టు తెలిపారు. కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో షేక్ జుహిసానియా 98 శాతం, ఎస్.లోకేశ్‌రెడ్డి 96 శాతం, జె. మధురి, కె.సాయి వెంకటహర్ష 85 శాతం సాధించారు. సివిల్ ఇంజనీరింగ్‌లో కె.లక్ష్మీనీరజ 93 శాతం, ఎం.భరత్‌కుమార్ 90 శాతం మార్కులు సాధించగా వీరితో పాటు పలు విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచినట్టు తెలిపారు. ఇంజనీరింగ్ డ్రాయింగ్‌లో 39 మంది నూటికి నూరు మార్కులే కాక పలువురు నూరు మార్కులు సాధించగా వీరిని కరస్పాండెంట్ రమణ, ప్రిన్సిపాల్ జె. శివకుమార్, అన్నివిభాగాల అధిపతులు అభినందించారు.

ఘనంగా కుంకుమార్చన



కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

గన్నవరం, జూలై 14 : మండలంలోని దావాజీగూడెం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలోని సరస్వతీదేవి అమ్మవారిని ఆదివారం శాకాంబరి దేవిగా అలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణమంతా వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. 300 మంది సువాసినులచే కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎస్ఎం కన్వెన్షన్‌లో మీకోసం నేడు

గన్నవరం, జూలై 14 : మండలంలోని చిన అవుటపల్లి సమీపంలో ఎస్ఎం కన్వెన్షన్ హాలులో సోమవారం ఉదయం మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పవన్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో మీ కోసం కార్యక్రమం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధ్యక్షతన జరుగుతుందని, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొంటారని తెలిపారు.

హెల్మెట్ తప్పనిసరి


నందివాడ (జనార్ధనపురం), జూలై 14 : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై చంటిబాబు అన్నారు. ఆదివారం జనార్ధనపురం దోసపాడు వెళ్లే రోడ్డుపై ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్.చంటిబాబు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలన్నారు. హెల్మెట్‌తోపాటు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

నేడే చూడండి
కంకిపాడు:
శ్రీవిజయలక్ష్మీ టాకీస్
A/C dts



రోజూ 4 ఆటలు :
11-30AM, 03-00PM
06-30PM, 10-00PM

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



LEPL బినాక్స్ - విజయవాడ
క్యాపిటల్ సినిమాస్ - విజయవాడ
ఊర్వశి బినాక్స్ - విజయవాడ
SANDHYA PICTURES 9948951999

బిల్లులు రావు.. పనులు సాగవు

- వైసీపీ ప్రభుత్వ అలసత్వంతో నాలుగేళ్లుగా సాగుతున్న బాపులపాడు పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులు
- బిల్లులు రాక పనులు నిలిపేసిన కాంట్రాక్టర్
- తాత్కాలిక భవనంలో రోగులకు అరకొర సేవలు
- వర్షం వస్తే మురుగు నీటిలో తాత్కాలిక భవనం



అసంపూర్తిగా నిలిచిపోయిన బాపులపాడు పీహెచ్‌సీ

హనుమాన్‌జంక్షన్, జూలై 14 : వైసీపీ ప్రభుత్వం అలసత్వంతోపాటు లక్ష్యానికి అనుగుణంగా నిధులు సమకూర్చకపోవడంతో బాపులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం ఆరంభ శూరత్వమే అయ్యింది. పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలతో పీహెచ్‌సీలను అందుబాటులోకి తెస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణానికి సంబంధించిన పీహెచ్‌సీ భవన నిర్మాణానికి బిల్లులు చెల్లించక పోవడంతో పనులు ముందుకు సాగలేదు. కాంట్రాక్టర్‌కు దాదాపు రూ.50 లక్షలు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేసినట్లు సమాచారం. గత నాలుగేళ్లుగా భవన నిర్మాణ పనులు సాగుతున్నాయి. అయిన పూర్తికాలేదు. అసంపూర్తిగా భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. మండల కేంద్రంలో ఉన్న పీహెచ్‌సీ పాత భవనం శిథిలావస్థకు చేరడంతో 2020లో నాటి వైసీపీ ప్రభుత్వం నాడు- నేడు కార్యక్రమం కింద రూ1.39 కోట్లు నిధులు మంజూరు చేసింది. మైలవరం ఆర్‌అండ్‌బీ అధికారులు పర్యవేక్షణలో నూతన పీహెచ్‌సీ పనులు 2021 ఫిబ్రవరిలో ప్రారంభించారు. పాత భవనాన్ని తొలగించి దాని స్థానంలో కొత్త భవన నిర్మాణం చేపట్టారు. 2021 అక్టోబరు నాటికి పనులు పూర్తికావాల్సి ఉంది. నత్తనడకగా పనులు సాగాయి. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో అధికారులు కూడా శ్రద్ధ పెట్టలేదు. దీంతో పీహెచ్‌సీ భవన నిర్మాణం గత ఏడాదిలో ప్లాస్టింగ్ వరకు చేసి నిలిచిపోయింది. గత ఐదేళ్లు పీహెచ్‌సీ ఆవరణలో హోమియో వైద్య సేవలు కోసం ఏర్పాటు చేసిన పాత భవనాన్ని వైద్య సిబ్బంది వినియోగిస్తూ వస్తున్నారు. అదీ కూడా బాగా లోతట్టు ప్రాంతంలో నిర్మాణం చేయడంతో కొద్దిపాటి వర్షం కురిస్తే భవనం చుట్టూ మురుగు నిలిచిపోయి ఇబ్బందిగా మారుతోంది. రోగులకు కూడా అరకొరగా వైద్యసేవలు అందుతున్నాయి. మండల కేంద్రంలో అన్ని సౌకర్యాలతో సేవలు అందించాల్సిన పీహెచ్‌సీ భవన నిర్మాణంపై ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోలేదు. గత ప్రభుత్వం పీహెచ్‌సీ భవన నిర్మాణంతో పాటు వెల్‌నెస్ సెంటర్లుకు సొంత భవనాలు ఏర్పాటు, వాటి నిర్వహణలో తీవ్ర అలసత్వం ప్రదర్శించింది. దీంతో ప్రజలకు వైద్యసాయం ఎండమావిగానే మారింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని పీహెచ్‌సీ భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

పేరంటాలమ్మ మొక్కు తీర్చుకున్న యార్లగడ్డ



పేరంటాలమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గుణదల, జూలై 14 : రామవరప్పాడులోని వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదివారం మొక్కు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన యార్లగడ్డ కుటుంబ సభ్యులకు ఆలయ కార్యనిర్వహణ అధికారిణి పాతూరి లోకేశ్వరి, అర్చకులు ఆలయ మర్యాదలతో సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారికి తూర్పు ముఖాన ఉన్న గన్నవరం నియోజకవర్గం సంపూర్ణంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన వనరులను ఆమె ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు యార్లగడ్డ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నబిగాని కొండ, అద్దేపల్లి సాంబశివనాగరాజు, కొల్లా ఆనంద్, సర్నాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు. రామవరప్పాడు చుట్టుపక్కల భక్తులు అమ్మవార్లకు ఆషాఢ సారె సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



పేరంటాలమ్మకు ఆషాఢ సారె సమర్పిస్తున్న భక్తులు

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పెనమలూరు అంబేడ్కర్ కాలనీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జూలై 14 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్పష్టం చేశారు. ఆదివారం పెనమలూరు అంబేడ్కర్ కాలనీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెనమలూరు గ్రామ మౌలిక వసతులు మెరుగుపరిచి తనను మంచి మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, తోటకూర ఉదయభాస్కర్, తురక విజయ్, మణిరత్నం, కిలారు సుబ్బారావు, మటపర్తి బుజ్జి, యలమంచి శివప్రసాద్, సుబాని, సైదులు, కిలారు శ్రీనివాస్, పాముల బలరాం, మోర్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కానూరు అభివృద్ధికి కృషి

తాడిగడప మునిసిపాలిటీలో గత ప్రభుత్వంలో వెనుకబడ్డ కానూరు అభివృద్ధిని తిరిగి గాడిన పెడతానని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కానూరు అమరావతి కాలనీ మనీష్ టవర్స్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కానూరులో రోడ్లు, డ్రైయిన్ల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళతానని పేర్కొన్నారు. ముందుగా అమరావతి కాలనీ వాసులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, షేక్ బుజ్జి, తాతపూడి గణేష్, అంగిరేకుల మురళి, దోనేపూడి రవికిరణ్, తాళ్ల నరేంద్ర, చందు శ్రీనివాస్, రావిపూడి రమేష్, ప్రసాద్, గంటా రంజిత్, సురేష్, అమర్, రమణ, అక్కినేని చంద్రశేఖర్ అనురాధ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

ఎప్పుడో కలిసి చదువుకొని, జీవిత గమనంలో ఎక్కడెక్కడో స్థిరపడ్డ చిన్ననాటి స్నేహితులతో కలిసి అప్పటి మధురానుభూతులను పంచుకోవడం అత్యంత ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పోరంకి టీడీపీ కార్యాలయంలో తనతో పెనమలూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకొన్న షుమారు 30మంది 1983-84 బ్యాచ్ మిత్రులతో ఆయన తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. బోడె ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు.

విభిన్న ప్రతిభావంతులకు చేయూత



విరాళం అందజేస్తున్న కామినేని అశోక్, రాజ్‌కమల దంపతులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 14 : విభిన్న ప్రతిభావంతులకు చేయూత నందిస్తూ మనోధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించగలిగితే సమాజం గర్వించే వ్యక్తులవుతారని కామినేని హరిబాబు, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి అన్నారు. ఏపూరులోని ఆదిత్య బధిరుల పాఠశాల అభివృద్ధికి రూ. లక్ష విరాళంతో పాటు విద్యార్థులకు సాంకేతికతో విద్యనందించేందుకు అవసరమైన ల్యాప్‌టాప్, ప్రొజెక్టర్‌ను ఆదివారం హరిబాబు చేతులమీదుగా కుమారుడు(ఎన్నారై)కామినేని అశోక్, రాజ్‌కమల దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కామినేని హవీష్ యుక్తశ్రీ, ప్రిన్సిపాల్ ఆకుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో సాగునీరందించడం
చంద్రబాబుతోనే సాధ్యం



వీరవల్లి వద్ద జలహారతి ఇస్తున్న జలవనరులశాఖ ఏఈఈ తనూజ, సర్పంచ్ పిల్లా అనిత, కసుకర్తి రంగామణి, ఆళ్ల గోపాలకృష్ణ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 14 : కృష్ణాడెల్టాకు గోదావరి జలాలను సకాలంలో అందించడం ద్వారా రైతులకు భరోసా కల్పించడం చంద్రబాబు నాయుడు దూరదృష్టితోనే సాధ్యమయిందని సాగునీటి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ అన్నారు. వీరవల్లి వద్ద ఏలూరు కాలువ 38వ కిలోమీటరుకు ఆదివారం గోదావరి జలాలు చేరుకున్న సందర్భంగా ఆయకట్టు రైతులు, సాగునీటి సంఘ మాజీ సభ్యులు, సర్పంచ్ పిల్లా అనిత, కసుకుర్తి రంగామణి, జలవనరులశాఖ ఏఈఈ తనూజతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్, కాకులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ మేడికొండ సోంబాబు, ఆత్కూరి కొండలరావు, మొవ్వా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, పునులూరి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల బ్రహ్మాజీ, తుమ్మల దశరథరామయ్య, నందమూరి కృష్ణ, లింగంనేని ఉమా, లంకా అజయ్‌కుమార్, మండాది రవీంద్ర, పిల్లా రామారావు, ఆర్నేపల్లి వెంకటేశ్వరరావు, అలుగుల ఆనంద్‌బాబు, సాంబ శివరావు, బేతాళ హృదయరాజు పాల్గొన్నారు.

బాబు పాలనలోనే పంచాయతీలకు నిధులు: వైవీబీ



పంచాయతీలకు నిధులు విడుదల చేసినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కమిటీ నేతలు

ఉయ్యూరు, జూలై 14 : చంద్రబాబు పాలనలోనే పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు జరుగుతుందని, రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్ల నిధులు విడుదల చేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, హామీ ఇచ్చిన విధంగా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసినందుకు చాంబర్, సర్పంచ్ సంఘం నాయకులు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి పయ్యావుల కేశవ్‌ను మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించినట్టు వివరించారు. గత ఐదు సంవత్సరాలుగా వివిధ పద్దుల కింద జగన్ ప్రభుత్వం దొంగిలించి, దారి మళ్లించిన వేలకోట్ల నిధులను కూడా ఇప్పించాల్సిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరు పతాపరెడ్డి, ఉపాధ్యక్షుడు కొత్తపు మునిరెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ నాయకుడు ధనుంజయ్ యాదవ్, డేగల కృష్ణమూర్తి తదితరులు చంద్రబాబును కలసిన వారిలో ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నవరం కార్యవర్గం ఎన్నిక

గన్నవరం, జూలై 14 : మండలంలోని కేసరపల్లి అమ్మ వృద్ధాశ్రమంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నవరం శాఖ నూతన ప్రమాణాస్వీకార కార్యక్రమం జరిగింది. నూతన అధ్యక్షులుగా దండమూడి శ్రీనివాసరావు, కార్యదర్శిగా శ్రీరామ్ శ్రీనివాస్, కోశాధికారిగా చెరుకూరి షీలా బాధ్యతలు స్వీకరించారు. వీరితో లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు ప్రమాణాస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజాభివృద్ధికి లయన్స్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్య, వైద్య పరంగా సేవలందించటంతో పాటు విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ కెబినెట్ ట్రెజరర్ చలసాని ఈశ్వర్, మూల్పూరి సురేష్, ఎంఎల్ఎస్ఆర్‌కె ప్రసాద్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-194780

PLOTS FOR SALE
విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో గోసాలలో CRDA Approved Open Plots అందుబాటు ధరలలో కలవు. సంప్రదించండి. సెల్ : 92477 70999
AJB - 086048.

VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీ గంధం, ఎర్రచందనం మొక్కలతో చ.గ 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్. ఫామ్ హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర : 73373 11924
AJB-34

WANTED
విజయవాడ, పటమట, UZVIS గ్రూప్ ఆఫ్ కంపెనీలకు డెలివరీ బాయ్స్, హెల్పర్స్, ఫీల్డ్ మార్కెటింగ్ చేయుటకు బాయ్స్, అనుభవం ఉన్నవారు కావలెను. సంప్ర. సెల్ 91771 03101
AJB-194735

మచిలీపట్నం, బైపాస్‌రోడ్‌లోని కృష్ణవేణి ITI కాలేజిలో పనిచేయుటకు B.Tech ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ / కంప్యూటర్ సైన్స్ చదివిన వారు కావలెను. కాలేజి ఆవరణలో ఉచిత వసతి కలదు. 98486 79360
AJB - 182191

ఆటోనగర్‌లోని రబ్బరు ఇండస్ట్రీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్‌వైజర్స్ కావలెను సంప్రదించండి. సెల్ : 70931 78888
AJB-194825

అమ్మబడును
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ మహానగరంలో 5 అంతస్తుల భవనంతో పాటు 60 కార్లు పార్కింగ్ కలిగిన కమర్షియల్ బిల్డింగ్ (9years old) నెలకు 26 లక్షలు అద్దెలు వచ్చు బిల్డింగ్ అమ్మబడును. సంప్ర: సెల్: 9704250705
AJO-190097

TO - LET
హాస్టల్స్‌కు 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్ రూమ్స్ + బాత్ రూమ్స్. 2nd ఫ్లోర్ 2600 Sft + పార్కింగ్. బ్యాంక్స్, ఆఫీసు, ఇనిస్టిట్యూట్స్‌లకు అద్దెకు ఇవ్వబడును. చుట్టుగుంట, విజయవాడ. సంప్ర. : 94905 11849
AJB-182428

వరుడు కావలెను
యాదవ / రెండో పెళ్లి / 30 / B.Tech / 5"3 / red / అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. అన్ని కులాల వారి పెళ్లిసంబంధాల కొరకు సంప్ర: తోటరవి నాయుడు, మధువర్షిణి మ్యారేజెస్. ఒంగోలు. సెల్ : 93921 92193
AJO-183944

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 290/- కలర్ 30% EXTRA
1 టౌన్: 99854 09286, పటమట, పెనమలూరు: 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి: 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్: 99854 11733, గన్నవరం, కంకిపాడు: 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11868, 99854 85777, 99854 11733, 99854 09286, 99854 09587

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	116, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230



నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.5.55

సైనికుడు నాగరాజు కుటుంబానికి ఎంపీ బాలశౌరి పరామర్శ



పెడన రూరల్ : వీరమరణం పొందిన సైనికుడు సాదరబోయిన నాగరాజు కుటుంబాన్ని ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆదివారం పరామర్శించారు. చేవేంద్రలోని నాగరాజు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నాగరాజు తండ్రి వెంకన్న, తమ్ముడు శివ, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. నాగరాజు కుటుంబసభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. నాగరాజు కుమార్తె ఏడాది పాపను ఎత్తుకుని ముద్దాడారు.



బాలకృష్ణ శర్మ దంపతులకు జ్ఞాపిక అందించి సత్కరిస్తున్న ఈవో, ఉద్యోగులు

బాలకృష్ణ శర్మ సేవలు ఎనలేనివి

మోపిదేవి : బాలకృష్ణ శర్మ సేవలు ప్రశంసనీయమని ఈవో ఎస్.ఎస్.చక్రధరరావు అన్నారు. ఐదు దశాబ్దాలు మోపిదేవి ఆలయంలో అర్చకునిగా సేవలందించిన కాశీభట్ల బాలకృష్ణ శర్మను పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా సత్కరించారు. ఎస్టేట్ దేవాలయాల ఉద్యోగులు, అర్చకులు బాలకృష్ణ శర్మ దంపతులను దుశ్శాలుగా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జ్ఞాపికను అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు బొప్పన సత్యనారాయణ, ఎస్టేట్ దేవాలయాల ఉద్యోగులు, అర్చక బృందం ఉన్నారు.

పామర్రు నియోజకవర్గ యాదవ మహాసభ కార్యవర్గం

పామర్రు : అఖిల భారత యాదవ మహాసభ సమావేశం విజయవాడ జోన్ జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో పామర్రులోని శ్రీనివాస రెసిడెన్సీలో జరిగింది. ఈ సమావేశంలో పామర్రు నియోజకవర్గ యాదవ మహాసభ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొరిపర్తి నాగబాబు యాదవ్(పామర్రు), ఉపాధ్యక్షులుగా జొన్నలగడ్డ నాగసురేష్ (కపిలేశ్వరపురం), కొలుసు సుధాకర్ యాదవ్ (కారకంపాడు), ప్రధాన కార్యదర్శిగా భీమనబోయిన కొండలరావు యాదవ్ (కారకంపాడు), కోశాధికారిగా వీర్ల మద్దిరామయ్య యాదవ్ (అవిరిపూడి), సహాయ కార్యదర్శిగా లోయ వేంకటేశ్వరరావు యాదవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డొక్కు వెంకటేశ్వరరావు (కారకంపాడు), మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ ప్రతినిధి ఎం.సారథి ప్రకటించారు. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. అంగడాల పూర్ణచంద్ర యాదవ్, ఆదినారాయణ యాదవ్, వీర్ల శ్రీరామ్ యాదవ్, రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురి కుటుంబాలకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శ



ఘంటసాల : ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదివారం పరామర్శించారు. లంకపల్లిలో మరణించిన వీరమాచినేని అంకినీడు దుర్గాప్రసాద్ కుటుంబసభ్యులు నాని, చిన్నిలను, గువ్వాబత్తిన అనసూర్య కుమారుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గువ్వాబత్తిన నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను, పరిశె వీరుళ్ల కుమారుడు పరిశె శ్రీనివాసరావు కుటుంబాలను పరామర్శించారు. పాపవినాశనంలో మండల తెలుగు యువత మాజీ అధ్యక్షుడు దోనేపూడి శివ రత్నాకర్ కుటుంబసభ్యులను కూడా పరామర్శించారు. దిరిశం వెంకట్రావు, పరిశె చలపతిరావు, కొమ్మారెడ్డి లీలా కృష్ణ, మోత్కూరి చంద్ర, పెనుమాక సుదర్శనరావు, మోత్కూరి కోటి, పరిశె ఎర్రబ్బాయి, ఉమ్మలేటి వెంకటేశ్వరరావు, రవితేజ, పరిశె నరేష్, చల్లపల్లి దుర్గా నాగేశ్వరరావు, కూతాడ లక్ష్మణ్, పెనుమాక శ్రీనివాసరావు, కొల్లూరి సురేష్, కొల్లూరి వీరభద్రరావు, కుంపటి చిట్టిబాబు, తాడికొండ వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీనివాస చక్రవర్తి, మునిపల్లి బుజ్జి, దోనేపూడి ప్రభాకర్, సుంకర వెంకటేశ్వరరావు, వీరయ్య చౌదరి పాల్గొన్నారు.

విక్కుర్తి సహకారంతో సాగునీటి సమస్యకు చెక్



పెదపాలెం - సొర్లగొంది పంటకాలువ పూడిక తీస్తున్న ఎక్స్‌కవేటర్

నాగాయలంక : ఆయకట్టు చివరి ప్రాంతాలైన పెదపాలెం - పర్రచివర, దీన దయాళ్‌పురం, సొర్లగొంది రైతుల సాగునీటి ఎద్దడి సమస్యను ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ పరిష్కరించారు. పెదపాలెం నుంచి పర్రచివర, దిండి, పుల్లయ్యగారి దిబ్బ, దీనదయాళ్‌పురం, పెద్దగొడపాలెం గ్రామాల మీదుగా సొర్లగొంది వెళ్లే పంట కాల్వ కింద దాదాపు నాలుగు వేల ఎకరాల మేర సాగు జరుగుతోంది. కాల్వ మొత్తం పూడుకుపోయి నీరు దిగువకు రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను రైతులు విక్కుర్తి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. దాత శ్రీనివాస్ అందించిన సాయంతో ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో మూడు రోజులుగా ఎక్స్‌కవేటర్‌తో కాల్వ పూడికతీత పనులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

హెల్మెట్ వినియోగం తప్పనిసరి



హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై చంటిబాబు

నందివాడ : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై చంటిబాబు అన్నారు. జనార్దనపురం-దోసపాడు రోడ్డుపై ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై ఎస్.చంటిబాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలన్నారు. హెల్మెట్ ధరించటం వల్ల ప్రాణాలకు రక్షణ లభిస్తుందన్నారు. హెల్మెట్‌తోపాటు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఎస్సై చంటిబాబుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

200 మందికి వైద్యపరీక్షలు



పమిడిముక్కల : గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, పమిడిముక్కల జడ్పీటీసీ సభ్యుడు యేనుగ మస్తాన్‌రావు అన్నారు. తాడంకి సచివాలయంలో సెంటినీ హాస్పిటల్ గుండె వైద్య నిపుణుడు కాగిత కృష్ణచంద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా 200 మందికి గోపీచంద్, ఇతర వైద్యులు వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. గుండె సంబంధిత వ్యాధిగ్రస్థులకు ఆరోగ్యశ్రీలో శస్త్రచికిత్స చేసేందుకు రిఫర్ చేశారు. ఎకో, ఈసీజీ, షుగర్, బీపీ తదితర పరీక్షలు చేశారు. సెంటినీ హాస్పిటల్ వైద్య సిబ్బంది పెదబాబు, ఎంపీటీసీ సభ్యురాలు కూచిపూడి శ్రీలక్ష్మి, వీరాస్వామి తదితరులు పాల్గొని సేవలందించారు.

మృతుడి కుటుంబానికి జనసేన రూ.1.50 లక్షల సాయం



మచిలీపట్నం టౌన్ : పోతేపల్లిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పుప్పాల గణేష్ కుటుంబ సభ్యులకు ఆదివారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ రూ. లక్షా 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. గణేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఎంపీ బాలశౌరి, బండి రామకృష్ణ పరామర్శించారు. భర్తను కోల్పోయి ఇద్దరు చిన్నపిల్లలతో ఉన్న వాకాలమ్మకు ఉపాధి మార్గం చూపిస్తామన్నారు. జనసేన నాయకులు గడ్డం రాజు, పెదయాదర సర్పంచ్ గల్లా తిమోతి పాల్గొన్నారు.

మొవ్వ హైస్కూల్ విద్యార్థినికి ట్రిపుల్ ఐటీ సీటు



బండారు నిఖిత

కూచిపూడి : మొవ్వ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గత విద్యా సంవత్సరంలో టెన్త్‌లో 580 మార్కులు పొందిన బండారు నిఖిత (పెదపూడి) ట్రిపుల్ ఐటీ సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యదేవర శ్రీదేవి తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీటు పొందిన నిఖితను ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



టీడీపీ, జనసేన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర



ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● టీడీపీ, జనసేన కార్యకర్తల సమావేశంలో మంత్రి రవీంద్ర, ఎంపీ బాలశౌరి

మచిలీపట్నం టౌన్, జూలై 14 : టీడీపీ, జనసేన కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గాయత్రి ఫంక్షన్ హాలులో ఆదివారం టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు పింఛన్లు పెంచారని, డీఎస్సీ ప్రకటించారన్నారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ, బీపీసీఎల్ మచిలీపట్నం వస్తోందని, దీని వల్ల ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం జమ చేయించాలి

బంటుమిల్లి : గత 2020 సంవత్సరం ఏప్రిల్ నెలలో కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు పరిహారాన్ని వెంటనే అందజేసి ఆదుకోవాలని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతు సంఘం నాయకులు ఆదివారం పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. అప్పట్లో భారీ వర్షాలకు బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో వేలాది ఎకరాల పంటకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు సర్వే చేసి రెండు మండలాల్లోనూ 4,524 మంది రైతులను గుర్తించి రూ.3, 36, 81,100 నష్ట పరిహారం ప్రకటించారన్నారు. సాంకేతిక కారణాలతో బంటుమిల్లి సబ్ ట్రెజరీలో జమ చేసిన సొమ్ము నేటికీ రైతుల ఖాతాలో జమ పడలేదన్నారు. తక్షణం స్పందించి నష్టపరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయించాలని కోరారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడులకు కూడా అర్జీలు పంపినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, పట్టపు యేసుబాబు, అజయ్‌ఘోష్, సుజ్ఞానం జనార్దన్, మలిశెట్టి శివరామ్‌ప్రసాద్, రామాంజనేయులు, గౌరిశెట్టి వెంకటేశ్వరరావు, నారాయణ, గంగావరప్రసాద్, మారయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతుల మీదుగా విరాళాన్ని అందిస్తున్న విశ్రాంత పీఈటీ దాసరి రామ్మోహనరావు

స్వచ్ఛ చల్లపల్లికి సహకారం అందిస్తా

● ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లి సాంఘిక విప్లవం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పద్మావతి హాస్పటల్ బజారులో జరిగిన స్వచ్ఛ చల్లపల్లి 3176వ రోజు కార్యక్రమంలో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పద్మాభిరామంలో జరిగిన కార్యక్రమంలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, వైద్యవృత్తిలో సంపాదించిన సొమ్మును తిరిగి గ్రామానికి ఖర్చు చేస్తూ డాక్టర్ డీఆర్‌కె.ప్రసాద్ - డాక్టర్ పద్మావతి దంపతులు మహోన్నత సేవలందిస్తున్నారన్నారు. గ్రామ పరిశుభ్రత, స్వచ్ఛత కోసం వైద్య దంపతుల స్ఫూర్తితో శ్రమిస్తున్న స్వచ్ఛ కార్యకర్తలు అభినందనీయులన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, అడవుల రక్షణ, ప్లాస్టిక్ నిషేధం అమలుదిశగా దృష్టిసారించారని తెలిపారు. స్వచ్ఛ చల్లపల్లికి తనవంతు సహకారాన్ని అందిస్తానని బుద్ధప్రసాద్ హామీఇచ్చారు. చల్లపల్లికి సంబంధం లేని ఎందరో ప్రముఖులు మన కోసం మనం ట్రస్ట్‌కు విరాళాలు అందించడం ముదావహమన్నారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న డీఆర్కే దంపతులు ఆదర్శనీయులన్నారు. స్వచ్ఛ చల్లపల్లి సారధులు డాక్టర్ డీఆర్‌కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, విశ్రాంత పీఈటీ దాసరి రామ్మోహనరావులు ప్రసంగించగా, కార్యదర్శి పి.వి. మాధవేంద్రరరావు, డాక్టర్ దాసరి వరుణ్, డాక్టర్ ఎం.వరప్రసాద్, ప్రాతూరి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం

స్థానిక ఒకటో వార్డులోని హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి డీఆర్కే తండ్రి, విశ్రాంత పీఈటీ దాసరి రామ్మోహనరావు రూ.5 లక్షలు విరాళం అందజేశారు. తన 92వ పుట్టినరోజు సందర్భంగా విరాళాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా డీఆర్కే దంపతుల సమక్షంలో కాంట్రాక్టరు నాదెళ్ల వేణుకు అందజేశారు. ఈ విరాళంతో చల్లపల్లి అభివృద్ధి నిమిత్తం మన కోసం మనం ట్రస్ట్‌కు రామ్మోహనరావు ఇచ్చిన విరాళం మొత్తం రూ.24 లక్షలు కావటం విశేషం.



గంగానమ్మకు ఆషాడ సారె సమర్పణ

కోడూరు, జూలై 14 : కోడూరు గంగానమ్మ అమ్మవారికి యర్రారెడ్డివారిపాలెం భక్తులు ఆదివారం ఆషాఢ సారె సమర్పించారు. ప్రధాన అర్చకులు కొమ్మూరు శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కోట యుగంధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. బండే శ్రీనివాసరావు, ఉల్లి శేషగిరిరావు, బచ్చు వెంకటేష్, గోగినేని సోమశేఖరరావు, బండే శేషగిరిరావు, భక్తులు పాల్గొన్నారు.

సేవలో ఎంతో ఆనందం

మచిలీపట్నం టౌన్ : సేవా కార్యక్రమాల్లో ఎంతో ఆనందం ఉంటుందని వాసవీ ఇంటర్నేషనల్ అధినేత ఎస్‌వీఎస్ రంగారావు అన్నారు. శ్రీపాద ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రంగారావుతో పాటు యెండూరి సురేష్, రేణుకారాణి, వేముల శిరీష, టి. రంగనాయకులు, జయలక్ష్మి, సాయికుమారి, రవికుమార్, వెలివేటి లక్ష్మి, దివ్యశ్రీ, మద్దాలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న లయన్ డాక్టర్ అంబటి సుధాకర్‌రెడ్డి



గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఉచిత వైద్యశిబిరంలో బారులు తీరిన ప్రజలు

చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

చల్లపల్లి, జూలై 14 : లయన్స్‌క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీఆర్‌కె నగర్‌కు ప్రత్యేక స్థానం ఉందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏరియా లీడర్ లయన్ డాక్టర్ అంబటి సుధాకర్‌రెడ్డి అన్నారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటరులో జరిగింది. అధ్యక్షుడిగా రాయపాటి రాధాకృష్ణ, కార్యదర్శిగా కస్తూరి వెంకట వరప్రసాద్, కోశాధికారిగా ముమ్మనేని నాని బాధ్యతలు స్వీకరించారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, చల్లపల్లి లయన్స్ క్లబ్ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకుసాగుతోందన్నారు. దాత లు, లయన్ కాట్రగడ్డ రామ్మోహనరావు..విజయలక్ష్మి దంపతుల సహకారంతో నిర్మించిన పైఅంతస్థు భవన ప్రారంభోత్సవం జరిగింది. భవన నిర్మాణానికి సహకరించిన కాట్రగడ్డ రామ్మోహనరావును అతిధులు అభినందించారు. మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ దా మెర్ల శ్రీశాంతి, ఫస్ట్ వైస్ గవర్నర్ వివిపిఎస్.ఆంజనేయులు, పీఎంజేఎఫ్ ఎం.ఉపేంద్ర, జీఏటీ వైస్‌చైర్మన్ సిహెచ్.శ్రీనివాసరెడ్డి, జీఎల్‌టీ కోఆర్డినేటర్ ఎస్‌వివిఎస్‌వి.ప్రసాద్, ఉపద్రష్ట రాంబాబు, ఎం. వెంకటేశ్వరరావు, నర్రా సాయిబాబు, ఎస్‌జీఏ.బాషా, టి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విద్యార్థిని బత్తుల మహితకు రూ.5 వేలు, అగ్నిప్రమాద బాధితురాలికి చిప్స్, సిమెంటు సాయమందించారు. విద్యుత్‌శాఖ ఏడీఈ రాయపాటి శ్రీనివాస్, విశ్రాంత ఎంఈవో వేమూరి మురళీకృష్ణ, కార్యదర్శి పి.వి.మాధవేంద్రరావు, సురేంద్ర మాస్టారు లయన్స్‌క్లబ్‌లో నూతన సభ్యులుగా చేరారు.

గుడ్లవల్లేరు లయన్స్..

గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మధుమేహ చికిత్సా శిబిరం నిర్వహించారు. డాక్టర్ గవిర్నేని రజని 156 మంది రోగులను పరీక్షించి, 15 రోజులకు సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరానికి డాక్టర్ నర్రా గంగాధరరావు (వెస్టిండీస్), వల్లభనేని రామకృష్ణ (అమెరికా), కొసరాజు బాపయ్య చౌదరి దాతలుగా వ్యవహరించారు. కో-ఆర్డినేటర్‌గా మూల్పూరి సుధాకర్ వ్యవహరించగా, జంగం మోహనరావు, సూరపనేని పరంధామయ్య, పెంటపాటి చిట్టిబాబు, చాపరాల సుజాత, చాపరాల బాలాజీ, చాపరాల రాజేశ్వరరావు, చాపరాల గాంధీ ప్రసాద్, గుమ్మడి రామకృష్ణ, యెలిశెట్టి వరుణ్ (అమెరికా), మెడికల్ మురళీ, గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరగ్య కేంద్రం సిబ్బంది సేవలను అందించారు. జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శశికళ, మేరుగు పెరుమాళ్లు పాల్గొన్నారు.

పామర్రులో ఉచిత వైద్యశిబిరం

పామర్రు : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు కోరారు.పామర్రు సీనియర్ సిటిజన్స్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ ట్రస్టు సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరంలో దంత వైద్య నిపుణులు శుభద్ర, ప్రియాంక 28 మందికి, నేత్రవైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు 56 మందికి, 76 మందికి డాక్టర్ రెమా అశ్వినీ వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. పామర్రు సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కాపు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా వంశీకృష్ణ

గుడివాడ : కాపు హక్కుల పరిరక్షణ సమితి గుడివాడ నియోజకవర్గ అధ్యక్షుడిగా పెనుమోతు వంశీకృష్ణను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి ఫణికుమార్ నియామకపత్రాలను అందించారు. కాపు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఫణికుమార్ తెలిపారు.

కొండాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

గుడ్లవల్లేరు : కొండాలమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారని ఈవో కానూరి సురేష్ బాబు తెలిపారు.

మొక్కలు నాటడంపై దృష్టి

మచిలీపట్నం టౌన్ : మొక్కలు నాటే కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పి.శ్రీరామ్ అన్నారు. పవిత్ర డిగ్రీ కళాశాలలో మాట్లాడారు. కారుమూరి రాజేంద్రప్రసాద్, కానుకొలను ఫణికిరణ్, సాయికృష్ణ, పోతురాజు, సాంబశివరావు, డాక్టర్ డి.కె. మల్లిఖార్జునుడు పాల్గొన్నారు

జనసేన సభ్యత్వ నమోదు 18 నుంచి


అవనిగడ్డ : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు కోరారు. జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50 వేల ప్రమాద బీమాతో కూడిన జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలని కోరారు. సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు, ఫొటో, మొబైల్ నెంబర్, నామిని పేరు, నామిని ఆధార్ కార్డుతో రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు పార్టీలో సభ్యులుగా చేరేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

నేడే చూడండి
కంకిపాడు :
శ్రీవిజయలక్ష్మీ టాకీస్
A/C dts



రోజూ 4 ఆటలు :
11-30AM, 03-00PM
06-30PM, 10-00PM

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



LEPL ఐనాక్స్ - విజయవాడ
క్యాపిటల్ సినిమాస్ - విజయవాడ
ఊర్వశి ఐనాక్స్ - విజయవాడ
SANDHYA PICTURES 9948951999

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-194780

PLOTS FOR SALE

» విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో గోసాలలో CRDA Approved Open Plots అందుబాటు ధరలలో కలవు. సంప్రదించండి. సెల్ : 92477 70999
AJB - 086048.

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీ గంధం, ఎర్రచందనం మొక్కలతో చ.గ 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్ హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర : 73373 11924
AJB-34

TO - LET

» హాస్టల్స్‌కు 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్ రూమ్స్ + బాత్ రూమ్స్, 2nd ఫ్లోర్ 2600 Sft + పార్కింగ్ బ్యాంక్స్, ఆఫీసు, ఇనిస్టిట్యూట్స్‌లకు అద్దెకు ఇవ్వబడును. చుట్టుగుంట, విజయవాడ. సంప్ర. : 94905 11849
AJB-182428

WANTED

» విజయవాడ, పటమట, UZVIS గ్రూప్ ఆఫ్ కంపెనీలకు డెలివరీ బాయ్స్, హెల్పర్స్, ఫీల్డ్ మార్కెటింగ్ చేయుటకు బాయ్స్, అనుభవం ఉన్నవారు కావలెను. సంప్ర. సెల్ 91771 03101
AJB-194735

» మచిలీపట్నం, బైపాస్‌రోడ్‌లోని కృష్ణవేణి ITI కాలేజీలో పనిచేయుటకు B.Tech ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ / కంప్యూటర్ సైన్స్ చదివిన వారు కావలెను. కాలేజి ఆవరణలో ఉచిత వసతి కలదు. 98486 79360
AJB - 182191

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ. 220/- ప్రతి అదనపు లైనుకు రూ.45/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737